ప్రజాశక్తి
సోమవారం 21 నవంబర్ 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఉద్యోగ భద్రత కోసం
ఉధృత పోరాటాలు

ఏపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

సభలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

మాట్లాడుతున్న డాక్టర్ డిఆర్‌కె ప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి

పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే వరకూ ఉధృత పోరాటాలు చేయాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం ఆడిటోరియంలో గుంటూరు నాగరాజు ప్రాంగణంలో వేము కిరణ్ వేదికపై యూనియన్ జిల్లా ఎనిమిదో మహాసభలు ఆదివారం జరిగాయి. ఈ మహాసభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులకు కార్మికుల అంటే చిన్న చూపు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. వివక్షత చూపుతున్న పాలకులకు సరైన సమయంలో కార్మికులు బుద్ధి చెప్పాలని కోరారు. గత 23 ఏళ్ల క్రితం జారీ అయిన జీవోను పాలకులు తొక్కిపెట్టి కార్మికులను బానిసలుగా తయారు చేస్తున్నారని విమర్శించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినా ప్రభుత్వాలు ఖాతరు చేయటం లేదని విమర్శించారు. కార్మికులకు రావాల్సిన దుస్తులు, చెప్పులు, సబ్బులు, ఇతర వస్తువులు కూడా ఇవ్వటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. గ్రామాలు, వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలను ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో మరణించిన కార్మికులకు రూ.50 లక్షల బీమా ఇస్తున్న మోడీ నేటికి నయా పైసా సాయం కూడా చేయలేదని దుయ్యబట్టారు. మున్సిపల్ కార్మికులతో పాటు పంచాయతీ కార్మికులకు కూడా కనీస వేతనం అమలు (మిగతా 6లో)

విలువైన భూములు లాక్కుంటారా?

రైల్వే ట్రాక్‌కు భూముల సేకరణపై రైతుల ఆందోళన

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

ఖరక్ పూర్ -విజయవాడ వరకు ఇండియన్ రైల్వే నిర్మించనున్న డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డిఎఫ్‌సి) గూడ్స్ ట్రాక్ కోసం ప్రత్యామ్నాయ భూములను చూసుకోవాలని విజయవాడ. రూరల్ మండలంలోని ఐదు గ్రామాలకు చెందిన రైతులు కోరారు. విజయవాడ నగర విస్తరణ, అభివృద్ధిలో కీలక భూమిక పోషించనున్న ఐదు గ్రామాల్లో విలువైన భూముల్లో రైల్వే ట్రాక్ నిర్మాణం చేపట్టడం వల్ల అభివృద్ధి స్తంభించిపోయే అవకాశం ఉందన్నారు. డిఎఫ్‌సి గూడ్స్ ట్రాక్ కోసం భూముల సేకరణలపై రైల్వేశాఖ ఆదేశాల మేరకు సోషియేక్నెస్ట్ సొల్యూషన్స్ సంస్థ పాతపాడు, నున్న, గన్నవరం మండలంలోని పాతపాడులో సర్పంచ్ దేవగిరి సుజాత వినతిపత్రాన్ని అందజేశారు. వ్యవసాయ సలహామండలి చైర్మన్ యర్రారెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ నున్న, పాతపాడు, కుందా వారి కండ్రిక, పి.నైనవరం, అంబాపురం గ్రామాల్లో డిఎఫ్‌సి గూడ్స్ ట్రాక్ నిర్మాణానికి రైతులు ఎంతమాత్రం వ్యతిరేకం కాదన్నారు. అయితే, గ్రామాలకు ఉత్తరం వైపున ట్రాక్ నిర్మాణం చేపడితే అన్ని విధాలుగా బాగుంటుందన్నారు. ఇప్పటికే పవర్ గ్రిడ్, హైటెన్షన్ లైన్లు, ఔటరింగ్

జాతీయ రహదారి బైపాస్, రాజీవ్‌నగర్‌కాలనీతోపాటు జగనన్న కాలనీలకు రైతులు ఎంతో విలువైన భూములను ఇచ్చారన్నారు. మళ్లీ ఇపుడు రైల్వే ట్రాక్ కోసం భూములు తీసుకుంటే, వాటి విలువ దారుణంగా పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు రైల్వేశాఖకు అదనపు భారం అవుతుందన్నారు. పోలవరం (మిగతా 6లో)

విజయవాడలో సంతకాలు సేకరిస్తున్న యుటిఎఫ్ నేతలు

రేపు మచిలీపట్నం కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్, ఎడ్యుకేషన్, అవనిగడ్డ

పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ తదితర బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 22న పూర్వ కృష్ణాజిల్లా కలెక్టరేట్ మచిలీపట్నం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్‌కుమార్, ఎన్టీఆర్ విజయవాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, కృష్ణాజిల్లా అధ్యక్షులు బి.కనకారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్‌బాబు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉద్యోగుల సరెండర్ లీవ్, ఎపిజిఎల్ఐ బకాయిలు ఒక సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పిఎఫ్ లోన్స్, పార్ట్ పేమెంట్లు, ఫైనల్ పేమెంట్లు, డెత్ క్లెయిమ్ లు ఆరు నెలలుగా బకాయిలు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. పిఆర్‌సి బకాయిలు కూడా చెల్లించటం లేదన్నారు. సిపిఎస్ రద్దు ఊసే ఎత్తకపోవటం దారుణమని ఖండించారు. పెన్షనర్లు, ఉద్యోగుల 2 డిఎ బకాయిలు నేటికీ చెల్లించటం లేదని పేర్కొన్నారు. జనవరిలో పిఆర్‌సి చర్చల సందర్భంగా మార్చి 2022 లోపు ఉన్న అన్ని బకాయిలు చెల్లిస్తామని చెప్పినా చేయకపోవటం దారుణమన్నారు. దీనివల్ల ఉద్యోగుల కుటుంబం, వైద్య ఖర్చులు, పెళ్లిళ్లు వంటి శుభకార్యాలు కూడా వాయిదా వేసుకునే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించాలనీ, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలకు దిగుతామని వారు హెచ్చరించారు. రాష్ట్రస్థాయిలో ఈనెల 30న విజయ వాడలో రాష్ట్రస్థాయి ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 49 మండలాలు, అన్ని (మిగతా 6లో)

గ్రామాల్లో మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ

- వేగవంతంగా పన్నుల వసూళ్లు
- జిల్లా పంచాయతీ అధికారి ఎస్.వి.నాగేశ్వరనాయక్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపర్చేందుకు, పరిశుభ్రమైన తాగునీరు సరఫరాకు చర్యలు తీసుకున్నామని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) ఎస్.వి.నాగేశ్వరనాయక్ తెలిపారు. ఆదాయానికి అవసరమైన పన్ను బకాయిల వసూళ్లను గ్రామ పంచాయతీల్లో వేగవంతం చేసినట్లు చెప్పారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ, ఆదాయ వృద్ధికి చేసుకుంటున్న చర్యలను ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన వివరించారు.

ప్రశ్న: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారా?

జ: తీసుకున్నాం. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకొస్తున్నాం. జిల్లాలో 491 గ్రామ పంచాయతీలకు గానూ 472 పంచాయతీల్లో షెడ్లు ఉన్నాయి. 406 షెడ్లు పనిచేస్తున్నాయి. క్లాప్ మిత్రాలు చెత్త సేకరిస్తున్నారు. 13 గ్రామ పంచాయతీల్లో షెడ్ల నిర్మాణ దశలో ఉన్నాయి.

ప్రశ్న: చెత్త సేకరణ ఎలా జరుగుతోంది?

జ: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 3,53,038 గృహాలు ఉన్నాయి. 250 గృహాలకు ఒక క్లాప్ మిత్రను నియమించాలి. మొత్తం 2,685 మంది క్లాప్ మిత్రాలు

అవసరం. 1273 మంది పనిచేస్తున్నారు. 1412 క్లాప్ మిత్రల నియమకానికి చర్యలు తీసుకుంటున్నాం. 32 షెడ్ మిత్రలను నియమించాలి.

ప్రశ్న: చెత్త నుంచి సంపద వస్తోందా?

జ: వస్తోంది. కొన్ని గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చి విక్రయిస్తున్నారు. వానపాములు ఎరువు తయారీ ద్వారా రూ. 7, 56, 109, పొడి చెత్త నుంచి తయారైన ఎరువుల ద్వారా రూ. 10,25, 702లు ఆదాయం వచ్చింది. సంపద కేంద్రాల్లో ఎరువు తయారీ పెరిగితే ఆదాయాలు మరింతగా పెరుగుతాయి.

ప్రశ్న: ఇంటి పన్ను వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నారా?

జ: ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లతో పాటు పన్నుల ద్వారా వచ్చే ఆదాయం పంచాయతీల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ఉపయోగపడుతుంది. జిల్లాలోని 491 గ్రామ పంచాయతీల్లో రూ. 50, 96,99,458 పన్ను బకాయిలున్నాయి. ఇటీవల కాలంలో రూ. 4.50, 21,742

వసూలయ్యింది. రూ. 46,45,79,149 వసూలు చేయాలి. పంచాయతీల్లో కలెక్షన్ డ్రైవ్‌కు పిలుపు ఇచ్చాం.

ప్రశ్న: పంచాయతీల్లో శుభ్రమైన తాగునీరు అందుతోందా?

జ: కుళాయిల ద్వారా పరిశుభ్రమైన నీరు సరఫరాకు చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ పంచాయతీల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి క్లీనింగ్ చేయాలని సూచించాం. కొన్ని గ్రామాల్లో పిల్లర్ బెడ్ల మరమ్మతులు చేస్తున్నారు.

ప్రశ్న: స్వామిత్వా సర్వే జరుగుతోందా?

జిల్లాలోని 50 గ్రామాలకు మ్యాపులు సిద్ధమయ్యాయి. 39 గ్రామాల్లో (మిగతా 6లో)

సిపిఎస్ రద్దయ్యే వరకూ పోరాటం : యుటిఎఫ్

ప్రజాశక్తి-తిరువూరు

సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేంత వరకు నిరంతర ఉద్యమాన్ని కొన సాగిస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ.మనోహర కుమార్, మాజీ కోశాధికారి సంజీవరెడ్డి స్పష్టం చేశారు. యుటిఎఫ్ తిరువూరు మండల కౌన్సిల్ మహాసభ స్థానిక స త్య బిఈడి కళాశాలలో రాయల విన య్ కుమార్ అధ్యక్షతన శనివారం రాత్రి జరిగింది. ప్రధానవక్తలుగా హాజరైన వారిరువురు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు తాను అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానా న్ని తిరిగి అమలుచేస్తానని ఎన్నికల్లో పాదయాత్రలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారని, కానీ గద్దెనెక్కి తర్వాత దాన్ని అమలుచేయడం సా ధ్యపడదని చెప్పడం మోసపూరితమైన చర్య అని పేర్కొన్నారు. ఏడాదిగా ఉద్యోగుల సరెండర్ లీవ్, ఎపిజిఎల్ఐ బకాయిలు పెండింగ్ లో ఉన్నా ఈప్ర భుత్వం విడుదల చేయక పోవటంతో ఉద్యోగ, ఉపాద్యాయులు ఇబ్బందులు పడుతున్నారని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రభుత్వం దష్టికి అనేక సార్లు తీసుకెళ్లి నా పెడచెవిన పెడు తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు డిఎల బకాయిలు వెంటనే విడు దల చేయాలని, ఉద్యోగుల ప్రమో షన్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఖాళీ ఉ న్న ఉపాధ్యాయులు పోస్టులను డిఎ స్సీ ద్వారా చేపట్టాలని యుటిఎఫ్ జి ల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుంద రయ్య, అధ్యక్షుడు కె.శ్రీనివాస్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఏకగ్రీవం : యుటిఎఫ్ తిరువూరు మండల నూత న కౌన్సిల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులుగా ఆర్.వినయ్ కు మార్, ఎన్.వెంక టేశ్వర్లను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్య క్రమంలో గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్, సహాధ్యక్షులు డి.అపర్ణ, ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.ముత్తయ్య మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరువూరులో మాట్లాడుతున్న సంజీవరెడ్డి

ఎ.కొండూరులో సంతకాలు చేస్తున్న నాయకులు

సిపిఎస్ రద్దు చేయాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఏ కొండూరు

సిపిఎస్‌ను రద్దు చేసే విషయంలో ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి ఎస్పీ మనోహర్ అన్నారు. ఆదివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లాల్లోని మండలాల్లోని ప్రధాన కేంద్రాలలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఆ కార్యక్రమంలో భాగంగా ఏ కొండూరు యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన ఈపీఎస్ ని ఎట్టి పరిస్థితులలోను అంగీకరించ బోమని ఓపిఎస్ ను అమలుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించడం తగదన్నారు. ఎన్టీఆర్ జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కే శ్రీనివాస్, ఏ సుందరయ్యలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019లో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తానని చెప్పి కనీసం ఉద్యోగులతో చర్చలు కూడా జరపడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఎడిట్ కమిటీ కన్వీనర్ మల్లేశ్వరరావు, ఏ కొండూరు మండల అధ్యక్ష కార్యదర్శులు టీవీ దుర్గారావు, కే ఉమాదేవి, సహ అధ్యక్షురాలు వి తేజస్విని, బి విశ్వభారతి, బి సూర్య, రవీంద్రబాబు, బి రమేష్ ,చంటిబాబు, విజయ్ ,కష్ణకుమారి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతర పోరాటం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : వివిధ రంగాల కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తోంది సిఐటియు మాత్రమేనని సిఐటియు జిల్లా నాయకులు ఏ. వెంకటేశ్వ రరావు, పాత్రులు పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు మండల సిఐటియు నాలుగవ మహాసభ మునేటి ఒడ్డున ఫంక్షన్ హాల్‌లో సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికుల హక్కుల సాధన కొరకు పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం సిఐటియు మండల నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు మండల నూతన అధ్యక్షుడిగా వీర్ల నరసింహారావు, ఉపాధ్యక్షురాలుగా టి సత్యవతి, ప్రధాన కార్యదర్శిగా దారా నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా కొత్తపల్లి శ్రీనివాసరావు, బాలాజీ నాయక్ కోశాధికారి తిరుపతిరావు ఎన్నుకున్నారు.

కెవిపిఎస్ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వత్సవాయి : ఈనెల 23, 24 తేదీల్లో మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు గ్రామంలో నిర్వహిస్తున్న కెవిపిఎస్ ఆరవ మహాసభలను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి. నటరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పెనుగంచిప్రోలు గ్రామంలోని పాతసినిమా హాల్ సెంటర్ నుండి ప్రదర్శనగా బయలుదేరి అంబేద్కర్ కాలనీ మీదుగా ఉత్తర బజార్ నుండి తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయం ముఖ ద్వారా, మరియు పడమట వీధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, విగ్రహాల వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభలో రాష్ట్ర నాయకులు దళిత సమస్యల గురించి ఉపన్యాసిస్తారని తెలిపారు.

మున్నేరులో స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి

మృతుడు నాగరాజు

ప్రజాశక్తి-వత్సవాయి : మున్నేరు కాలువలోకి స్నానానికి వెళ్లి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన మండలంలోని పోలంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలంపల్లి గ్రామానికి చెందిన ఇనుగంటి నాగరాజు (40) ఆదివారం తెల్లవారుజామున మునేరు కాలువ లోకి స్నానాలకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. వత్సవాయి ఎస్సై అభిమన్యు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్కూటీని ఢీకొన్న కారు : నలుగురికి గాయాలు

ప్రజాశక్తి- మైలవరం : స్కూటీని కారు ఢీకొనడంతో నలుగురికి గాయాలైన సంఘటన ఆదివారం మైలవరం మార్కెట్ యార్డ్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగ్గయ్యపేటకు చెందిన తుమ్మూరు సురేష్ అతని భార్య అన్నపూర్ణ కుమార్తెలు రామ, రితికతో కలిసి నూజివీడు నుండి జగ్గయ్యపేట వెళ్తుండగా విజయ వాడ నుండి పాల్వంచ వెళ్తున్న కారు మార్కెట్ యార్డ్ సమీపంలో ఢీకొంది.ఈ ఘటనలో స్కూటీ పై సురేష్ అన్నపూర్ణ రితికకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు 108

'మారెళ్ల' సేవలు స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : స్థానిక గెంటేల శకుంతలమ్మ కళాశాల ప్రాంగణంలో ఆదివారం మారెళ్ళ అమ్మిరెడ్డి, సత్యనారా యణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పుల్లారెడ్డి సారథ్యంలో శంకర నేత్రాలయం గుంటూరు వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని శాసనసభ సభ్యులు సామినేని ఉదయ భాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సమాజ సేవ చేయాలన్న మంచి ఆలోచనతో జగ్గయ్య పేట నియోజకవర్గంలో 15 సంవత్సరాల నుండి మారేళ్ళ అమ్మిరెడ్డి, సత్యనారా యణ రెడ్డిల చారిటబుల్ ట్రస్టు ద్వారా పుల్లారెడ్డి వారి కుటుంబ సభ్యులు చేస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు. ఇప్పటి వరకు సుమారు 6 వేల మందికి ఆపరేషన్ చేసి కంటి చూపును ప్రసాదించారన్నారు.

బాలబాలికలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఈనెల 25వ తేదీన రెడ్డిగూడెం సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో జరగబోయే సెమీ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని సండే స్కూల్ బాలబాలికలకు ఆటల పోటీలు జరిగాయి. ఈ పోటీలను రెవరెండ్ జి. విశ్వనాథ్ ప్రార్థన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన బాల బాల బాలికలకు ఈనెల 25వ తేదీన జరిగే సెమీ క్రిస్మస్ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పోటీలను "ఫ్రెండ్ సర్వీసెస్ సొసైటీ" అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల, డైరెక్టర్ మట్ట అన్నాణి, మారేపోగు రత్న, చినబాబు, మేరీ, విజయ్ కుమారి, ధర్మకుమారి, సుప్రియ తదితరులు నిర్వహించారు.

'జగనన్న పాలవెల్లువ' చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను

ప్రతి ఇంట్లో పాడిపంట అభివద్ధి చెంది నప్పుడే ఆ ఇల్లు అభివద్ధి చెందుతుందని శాసన సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం వత్సవాయి మండలం వేములనర్వ గ్రామంలో వివిధ పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు జగనన్న పాలవెల్లుల ద్వారా పాడి పశువులు కొనుగోలు నిమిత్తం 14 మందికి 11 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న పాలవెలువతో మహిళలు ఆర్థిక పురోభివద్ధి దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పాలు పోసే రైతులకు పాడి గేదెలు కొనుగోలు కోసం జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా కూడా చేయూత నిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదల వీరయ్య చౌదరి, ఆలూరుపాడు సర్పంచ్ యాలమర్తి నరేంద్ర బాబు,శ్రీనివాస్ గౌడ్, తూమాటి కష్ణమాచారి పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో మేధోసంపత్తి : ఎమ్మెల్యే

జగ్గయ్యపేటలో పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆదివారం ముగిచాయి. ఈ ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారు. పోటీ పరీక్షల కోసం చదువుకునే విద్యార్థులకు 70 లేటెస్ట్ ఎడిషన్ పుస్తకాలను ఉదయభాను ఆందజేసారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులుగా మీరు నిత్యం గ్రంథాలయానికి వెళ్తూ విజ్ఞానం పెంచుకోవాలని, ఒక గ్రంథాలయం దగ్గరికి వస్తే నమ్మకమైన మేధోభరితమైన సమాచారం పుస్తకాల్లోనూ పత్రికల్లోనూ లభ్యం అవుతుందని అన్నారు. నేటి యువతరం సెల్ ఫోన్లు, చెడు వ్యసనా లకు అలవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని, బాబా సాహెబ్ అంబేద్కర్ గ్రంథాల యాలలో పుస్తకాలు చదివి ప్రపంచంలోనే గొప్ప మేధావిగా ప్రసిద్ధి పొందాడని అలా అందరూ ఆయన అడుగుజాడల్లో చదువుకొని గొప్పవాళ్లు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో కవి, రచయిత, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, బలుసుపాడు సర్పంచ్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ : పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు.ఆదివారం నందిగామ పట్టణంలోని గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . అనంతరం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, క్విజ్, చిత్ర లేఖనము పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడివాడ సాంబశివరావు, మస్తాన్, గద్దె రమేష్, గ్రంథాలయ అదికారి జి.ఉమారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు నాయిక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మైలవరం : గత వారం రోజులుగా గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనంతో పాటు క్విజ్ డిబేట్ చిత్రలేఖనం పేపర్ క్రాఫ్టింగ్,ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగింపు రోజున పోటీలలో గెలుపొందిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కుడుముల తిమ్మారెడ్డి లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లైబ్రేరియన్ సాంబశివరావు తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి గ్రంథాలయ అధికారి సయ్యద్ అహ్మద్ సిబ్బంది ఎల్ రాజేంద్రప్రసాద్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిన మోదీ

- రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

ప్రజాశక్తి-గన్నవరం

మోదీ ప్రభుత్వం అగ్ర కులాలకు పది శాతం రిజర్వేషన్ కల్పించడంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయలకు తూట్లు పొడిచిందని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కష్ణయ్య ద్వజమెత్తారు. భీమవరంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాదు నుంచి విమానంలో వచ్చిన ఆయన రోడ్ మార్గాన వెళుతూ గన్నవరంలో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శీతా కాల పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నా మన్నారు. విద్యా ఉద్యోగ,పంచాయితీ రాజ్ లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించి బీసీ లకు సముచిత స్థానం ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్ కష్ణయ్య కు, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గా నరేష్ లకు బీసీ సంఘం నేత విక్రమ్ ఆధ్వర్యంలో ఆ సంఘ నేతలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్బంగా గన్నవరం నూతన కమిటీ మెంబెర్స్ ఆయనకు ఆత్మీయ సత్కారం అందజేశారు. రామ వరప్పాడు సర్పంచ్ వరి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న వర్ల కుమార్ రాజా

పాములపాడులో 'బాదుడేబాదుడు'

ప్రజాశక్తి-పెదపారుపూడి : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా నేతలు కార్యకర్తలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ పామర్రు వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. పాములపాడు గ్రామంలో ఆదివారం పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు, వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి)కార్యదర్శి మసిముక్కు రాంబాబు మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి మాజీ సర్పంచ్ సజ్జ శివకుమార్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గూడూరు : కారు, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం తరకటూరు వద్ద జరిగింది. వివరాల ప్రకారం గూడూరు సమీపంలో తరకటూరు వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న కాట్రగడ్డ మల్లేశ్వరరావు(55) అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ పరారవ్వగా స్థానికులు వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గుడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన అంతర్ జిల్లాల సీనియర్ షూటింగ్ బాల్ పోటీలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : స్థానిక నున్నలోని వికాస్ కళాశాల క్రీడామైదానంలో గత రెండు రోజులుగా జరుగుతున్న 5వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో బాలుర విభాగంలో గుంటూరు, బాలికల విభాగంలో నెల్లూరు జట్లు టైటిల్ని కైవసం చేసుకున్నాయి. బాలికల విభాగంలో ద్వితీయ స్థానం తూర్పు గోదావరి సాధించగా, కడప జట్టు తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది. బాలుర విభాగంలో కృష్ణా జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా తూర్పు గోదావరి జట్టు తతీయ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ బహుమతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికాస్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ గుడే రాజు, కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, ఆంధ్ర ప్రదేశ్ షటింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశు రాముడు, ఉపాధ్యక్షులు మురళి పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం జెడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయ్ కుమార్ గోగులమూడి, వైస్ ప్రెసిడెంట్ మురళి, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, పాల్గొన్నారు.

వైభవంగా లక్ష బిల్వార్చన పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి శివాలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ సకలేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం లక్ష బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సి ఏహ్ సుధాకర రావు పర్యవేక్షణలో అర్చకులు శాస్రూత్తం గా విఘ్నేశ్వర పూజ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, పూజలు,భిషేకం ,వేద మంత్రోచ్చరణలతో బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారికె వి వి సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు సిహెచ్ దుర్గ ప్రసాద్, పిళ్ళా వెంకటేశ్వరరావు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

'ప్రమాద బాధితులకు అండగా ఉంటాం'

ప్రజాశక్తి-గన్నవరం : ప్రపంచ రహదారి ప్రమాద బాధితుల గుర్తింపు దినోత్సవం సందర్భంగా సిఐ సత్యనారాయణ పర్యవేక్షణలో ఆదివారం గన్నవరం పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ బాబు రహదారి ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులు సమావేశం నిర్వహించారు. రహదారి ప్రమాద బాధితులను పరామర్శించి వారికి చట్టపరంగా ఏ విధమైన సహాయ సహకారాలు అందించేందుకు తగిన సూచనలు చేశారు. ప్రపంచ వాహన దారుల భద్రత దినం సందర్భంగా గన్నవరంలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద నివారణకు తగిన సూచనలు పాటించాలని సలహాలు అందించారు. 108 సిబ్బందిని సన్మానించారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్** ప్రపంచ రహదారి ప్రమాద బాధితుల గుర్తింపు దినోత్సవం సందర్భంగా ఆదివారం హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై టి సూర్య శ్రీనివాస్ రహదారి ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులు సమావేశం నిర్వహించారు. రహదారి ప్రమాద బాధితులను పరామర్శించి వారికి చట్టపరంగా సహాయ సహకారాలు అందించేందుకు తగిన సూచనలు చేసి వారికి పండ్లు అందించారు. అదేవిధంగా ప్రపంచ వాహన దారుల భద్రత దినం సందర్భంగా హనుమాన్ జంక్షన్ లోని ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రమాద నివారణకు తగిన సూచనలు పాటించాలని సలహాలు అందించారు. ప్రమాద నివారణకు కషి చేసి సమాజ సేవ చేస్తున్న ఆటోడ్రైవర్లు గణేష్, నాంచారయ్య, ఏ ఎస్ ఐ సమ్మెట సాయిబాబా లను శాలువాలతో సత్కరించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారికి స్థానిక ప్రధాన సెంటరులో గుడ్లవల్లేరు ఎస్సై వి. ఏసేబు ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎంతోమంది జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల కాళ్ల చేతులు కోల్పోవడమే కాక ప్రాణాలు కూడా కోల్పోతున్నారన్నారు. వాహనాలు డ్రైవ్ చేస్తున్న సమయంలో మనకోసం మన కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయం గుర్తుంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సారధి బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గన్నవరంలో 108 సిబ్బందిని సత్కరిస్తున్న దృశ్యం

గుడ్లవల్లేరు మండలంలో కొవ్వొత్తులతో ప్రదర్శన

చంద్రబాబు వ్యాఖ్యలకు ఖండన

మాట్లాడుతున్న మేయర్ వెంకటేశ్వరమ్మ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మచిలీ పట్నం నగర పాలక సంస్థ మేయర్ వెంకటేశ్వరమ్మ ఆదివారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు తీసుకువస్తే ఎక్కడ ప్రాంతాలు అభివద్ధి చెందుతాయోనని అది ఇష్టం లేక చంద్రబాబు ప్రజలను, కార్యకర్తలను బ్లాక్మెయిలింగ్ చేస్తూ రాజకీయాలబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర అభివద్ధి చెందడం చంద్రబాబు నాయుడుకి ఇష్టం లేక అలజడులు అశాంతి కలిగించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించిన తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో షేక్ సిలార్ దాదా,షేక్ అచాభా, చిటికిన నాగేశ్వరరావు, బందెల థామస్ నోబుల్ తదితర వైసిపి నాయకులు పాల్గన్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం

ప్రజాశక్తి నాగాయలంక : నాగాయలంక మండలం దిండి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పెద్ది బోయిన ఆదిశేషు మృతి చెందడంతో వారి కుటుంబానికి తోట శ్యామ్ కిషోర్ నాయుడు 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రేమాల శ్రీనివాసరావు, పంచాయతీ బోర్డు నెంబర్ కట్టా వెంకటేశ్వరరావు, దిండి గ్రామ కమిటీ పెద్దలు అయిన లోయ బుల్లి వెంకయ్య,మేడ సత్యనారాయణ, దేవన బోయిన వెంకటస్వామి పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి నాగాయలంక : నాగాయలంక మండల పరిధిలోని రేమలవారి పాలెం పంచాయతీ పరిధిలో అభివద్ధి కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ చోడిశెట్టి బుజ్జమ్మ శ్రీకారం చుట్టారు. మంచినీటి సౌకర్యం కోసం కొళాయిల పనులు, అదేవిధంగా రోడ్డు పక్కన ఆక్రమణల తొలగింపు వంటి పనులు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చోడిశెట్టి మాణిక్యాలరావు. చోడిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి,-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకుని వారి మొక్కుబళ్లను తీర్చుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 7000 మంది భక్తులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబళ్ళు తీర్చుకుని అమ్మవారి ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఉత్సాహంగా ఆటలు

గన్నవరం : గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో గల నక్షత్ర వనంలో ఆదివారం గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమర్తల సోమేశ్వరరావు ఆధ్వర్యంలో కార్తీకవన సమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గంగాభవాని, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శిరీష, స్పెషల్ మేజిస్ట్రేట్ రామ కోటేశ్వరరావు లు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరక శ్రమ మరచిపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మొక్కలు పంపిణీ చేశారు.

సందడిగా వనసమారాధనలు

ఉత్సాహంగా విజయవాడ మారథాన్

- రన్‌ను ప్రారంభించిన కలెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విజయవాడ రన్నర్స్ ఆధ్వర్యంలో నగరంలోని ఏర్పాటుచేసిన శ్రీరామ్ సిటీ మారథాన్‌కు విశేష స్పందన లభించింది. మారథాన్‌లో తెలుగు రాష్ట్రాలతో పాటు, ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, ఔత్సాహికులు, నగర వాసులు పాల్గొన్నారు. తెల్లవారుజామున 5 గంటల నుండే నగర వాసులు ఎం.జి.రోడ్డులోని డి అడ్రస్ మాల్‌కు చేరుకున్నారు. కోవిడ్ తరువాత పూర్తిస్థాయిలో మారథాన్‌ను నిర్వహించడంతో కళాశాల యువత, నగర వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రన్‌లో పాల్గొన్నారు. తొలుత రన్‌ను ఎం.జి.రోడ్డులోని డి అడ్రస్ మాల్ వద్ద జిల్లా కలెక్టర్ డిల్లీరావు, గుంటూరు రేంజ్ డిఐ డాక్టర్ త్రివిక్రమ్ వర్మ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉదయాన్నే నడక అలవాటు చేసుకోవాలని దీని వలన మంచి ఆరోగ్యం వస్తుందన్నారు. గుంటూరు రేంజ్ డిఐజి డాక్టర్ త్రివిక్రమ్ వర్మ మారథానలో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు మణిదీపక్, కృష్ణతేజ మాట్లాడుతూ విజయవాడ మారథాన్‌కు పెద్ద ఎత్తున స్పందన లభించిందని సుమారు 1500 మందికిపైగా పాల్గొన్నారని తెలిపారు. 21, 10, 5 మీటర్ల పరుగు నిర్వహించామని విజేతలకు నగదు బహుమతితో పాటు మెడల్, టీషర్టు అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీరామ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ సర్వరాయ చౌదరి, రేస్ డైరెక్టర్లు నాగేశ్వరరావు, పార్థు పాల్గొన్నారు. ఈసందర్భంగా విజేతల వివరాలను తెలియచేశారు.

21 కిలోమీటర్ల పరుగు : పురుషుల విభాగంలో రమావత్ రమేష్ చంద్ర, తాటిపర్తి బ్రహ్మారెడ్డి, విశాల్ అభిషేక్ దురియా వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. మహిళల విభాగంలో నవ్య వడ్డే, కమల కునాల, సునీత పుచ్చా వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు.

10కిలోమీటర్ల పరుగు : మహిళల విభాగంలో యుతిక, ఫలక్ ఖాన్, లక్ష్మి శ్రీ వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించగా, పురుషుల విభాగంలో బి.రమేష్, రమేష్ వంతల, పవన్ కళ్యాణ్ నాయక్‌లుమొదటి మూడు స్థానాలు సాధించారు.

గాజుల అలంకరణలో తిరుపతమ్మ దర్శనం



ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు వివిధ రకాల గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో పలువురు దాతల సహాయ సహకారాలతో శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని ఆలయ అర్చకులు వివిధ రకాల రంగు రంగుల గాజులతో శోభాయ మానంగా అలంకరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ అంకమ్మ అమ్మవారి వెండి తాపడం నిర్మాణముకుగాను పల్నాడు జిల్లా ముప్పాల మండలం మాదాల గ్రామానికి చెందిన రావిపాటి వెంకట దుర్గా భవాని 25000 రూపాయలు అలాగే జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కూల్మాల నారాయణ లక్ష్మీ దంపతులు10,116 రూపాయల విరాళములను ధర్మకర్తల మండలి వారికి అందజేశారు. దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రములు ప్రసాదములు బహుకరించారు. ఆలయ చైర్మన్ చెన్నకేశవరావు, ధర్మకర్తలు రామారావు నరసింహారావు ఏఈఓ ఉమాపతి భక్తుల సౌకర్యాలను పరిరక్షించారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట స్వర్ణకార సంఘం వారి ఆధ్వర్యంలో మంగొల్లు రోడ్డులోని హనుమంతు రత్నకుమారి తోటలో ఆదివారం కార్తీక మన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ హాజరై స్వర్ణకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట స్వర్ణకారులకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. నేటి రెడీమేడ్ యుగంలో చేతి వృత్తిదారులయిన స్వర్ణకా రులకు పనులు తగ్గిపోయి ఇబ్బందులు పడుతున్నారని, స్వర్ణకారులతో తన కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని తెలిపారు. కుల మతాలకు అతీతంగా స్వర్ణకారులందరూ ఐక్యంగా ఈ కార్తీక సమారాధన నిర్వహించుకుని వారి ఐక్యతను చాటి ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు. వన సమారాధన కార్యక్రమాన్ని స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి శేషగిరిరావు (చిన్నా), బసవోజు శశి, గంజి జగన్, షేక్ బాజీ, కె వీరాచారి ఇతర సంఘ నాయకులు స్వర్ణకారులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

యాదవ కార్తీక వన సమారాధన

నియోజకవర్గ యాదవ కార్తిక వన సమారాధన కార్యక్రమంలో యాదవ కుటుంబీకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక వన సమారాధన కార్యక్రమానికి పుంగనూరు ముద్దుబిడ్డ ప్రముఖ పారిశ్రామికవేత్త బోడె రామచంద్ర యాదవ్ విశిష్టత అతిథిగా పాల్గొన్నారు. చిల్లకల్లు టోల్ గేట్ వద్ద నుండి భారీ బైక్ ర్యాలీతో రామచంద్ర యాదవ్‌కు నియోజకవర్గ యాదవ సోదరులు ఘన స్వాగతం పలికారు. జగ్గయ్యపేట సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద గజమాలతో రామచంద్ర యాదవ్ ను యాదవ సంఘం పెద్దలు సన్మానించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఆ తర్వాత బలుసుపాడు మామిడి తోటలో జరిగిన నియోజకవర్గ యాదవ కార్తీక వన సమారాధన కార్యక్రమంలో రామచంద్ర యాదవ్ తో పాటు లాకా వెంగళరావు, బొల్లం మల్లయ్య యాదవ్, బొల్లు రమేష్ యాదవ్ మరియు నియోజకవర్గ యాదవ సంఘం పెద్దలు, యాదవ సంఘం యువత వివిధ పదవులు అధిరోహించిన యాదవ కుటుంబీకులు, యాదవ యువ నాయకులు జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజులలో యాదవుల ఉనికిని, యాదవుల ఐక్యతను, యాదవుల అభ్యున్నతిని చాటే విధంగా ముందుకు సాగాలని కోరారు.ఈ సందర్భంగా నియోజకవర్గ యాదవ వన సమారాధన ఆహ్వాన కమిటీని ప్రశంసించారు.

స్వర్ణకార సంఘం వనసమారాధనలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ఆర్‌బికె సిబ్బంది నిర్లక్ష్యం

- కార్యాలయానికి తాళాలు వేయకుండా వెళ్లిన వైనం

కంచికచర్ల లో ఆదివారం ఉదయం తలుపులు తెరుచి ఉన్న ఆర్బీకె భవనం

ప్రజాశక్తి కంచికచర్ల

కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించి, ప్రారంభమైన ఆర్‌బికె కార్యాలయానికి అలనా,పాలనా కరువయ్యింది. శనివారం సాయంత్రం వరకు విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బంది సాయంత్రం 5 గంటలు కాగానే కార్యాలయానికి తాళాలు వేయకుండా హడావుడిగా వెళ్ళారు. ఆదివారం ఉదయం కూడా తలుపులు తెరిచే ఉన్నాయి. ఉదయం అటువైపు వెళ్తున్న గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఇది గమనించి, తలుపులు వేశాడు. కార్యాలయంలో విలువైన, , రికార్డులు, ఫర్నిచర్ కూడా ఉన్నాయి. వీటికి రక్షణ ఎవరు అని ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబర్ 28 న నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి ఈ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని వ్యవసాయ అధికారులు, ఆర్బికె సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే అప్పటి నుండి సాయంత్రం సమయంలో అధికారులు విధులు ముగించుకుని వెళ్ళేటప్పుడు తలుపు వేసి తాళం మాత్రం వేయటంలేదని పలువురు అంటు న్నారు. వేలకు వేలు జీతాలు తీసుకునే అధికారులు, కార్యాలయాల నిర్వహణ పట్ల ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తు న్నారో అర్థం అవుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. దీన్నిబట్టి చూస్తే విధుల పట్ల కూడా ఈ కార్యాలయంలో పని చేసే అధికారులు, సిబ్బంది పనితీరు ఎంత నిర్లక్ష్యం, బాధ్యతాయుతంగా ఉంటుందని ఆరోపిస్తున్నారు.

'మత్తు'కు అడ్డాగా నందిగామ

- యథేచ్చగా గంజాయి, గుట్కా, అక్రమ మద్యం, పిడిఎస్ బియ్యం రవాణా

కంచికచర్లలో పట్టుబడిన గంజాయి (ఫైల్)

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ నియోజకవర్గంలో గంజాయి, గుట్కా, అక్రమ మద్యం, పిడిఎస్ బియ్యం అక్రమంగా రాకపోకలు సాగుతున్నాయి. అక్రమ వ్యాపారాలు యదేశ్చగా కొనసాగుతున్న ఎవరు పట్టించుకోవటం లేదు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా నుండి గుట్కాలు వస్తున్నాయి. కంచికచర్ల లో గుట్కా డాన్ కు ఒక పార్టీ నాయకుడు కు బలమైన అవగాహన ఉండటంతో అధికారులు సైతం ఏమి చేయటం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నందిగామ పట్టణంలో వాసవీ మార్కెట్, మెయిన్ బజార్,రథం సెంటర్, కూరగాయల మార్కెట్లో,కొత్త బస్టాండ్ సెంటర్, రైతుపేట సెంటర్లో గుట్కాలు అక్రమ వ్యాపారాలు యదేశ్చగా కొనసాగుతున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదు. అక్రమార్కులకు నాయకుల బలం ఉండటంతో అరెస్టు అయిన రెండు గంటలోనే బయటకు వస్తున్నారు. రాత్రి సమయాలలో ప్రభుత్వ పిడిఎస్ బియ్యం ఎండి ఆపరేటర్ల ద్వారా అక్రమార్కులకు చేరుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరులపాడు మండలం జయంతి గ్రామంలో పిడిఎస్ బియ్యం డాన్ యదేశ్చగా అక్రమాలకు పాల్పడుతున్నా ఎవరు పట్టించుకోవటం లేదు. చందర్లపాడు మండలం కు చెందిన మరో రేషన్ డాన్‌కు అధికారుల అండదండలు ఉండటంతో గుట్టుచప్పుడు కాకుండా బియ్యం తరలిస్తున్నారని వినికిడి. కొంతమంది రేషన్ డీలర్లు అక్రమంగా బియ్యం కోళ్ళ ఫారాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పిడిఎస్ బియ్యం ప్రతి నెల నాలుగైదు లారీల ద్వారా వందలాది క్వింటాళ్ళు రాష్ట్రం బోర్డరు దాటి పోతున్నా అధికారులు మాముళ్ళకు కక్కుర్తి పడి పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నందిగామలో ఖమ్మం జిల్లా నుండి ప్రతిరోజు అక్రమంగా తెలంగాణ మద్యం కుటీర పరిశ్రమంగా విలసిల్లుతుంది. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొంతమంది నాయకులే తెలంగాణ మద్యం అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. తెలంగాణ బోర్డర్ల వద్ద చెక్ పోస్టుల లో స్పెషల్ పోలీసులు లేకపోవటంతో తెలంగాణ మద్యం విపరీతంగా తరలివస్తోంది. ఇటివల కంచికచర్లలో 102 కేజీల గంజాయి, రెండు కార్లు, నలుగురు నిందితులను పోలీసులు పట్టుకున్న విషయం విదితమే. రెండు సంవత్సరాల కాలంలో నందిగామలో 2 వేల కేజీల గంజాయి పట్టుబడి పలువురు నిందితులను పోలీసులు అదుపులోకీ తీసుకున్నారు. అక్రమార్కులకు అడ్డాగా అక్రమ మాదక ద్రవ్యాలు నందిగామ లో అమ్ముతున్నారు. నందిగామలో గంజాయి దొరుకుతుంది. ఇంజనీరింగ్ కాలేజిలలో యువత మాదక ద్రవ్యాలు బారీన పడుతున్నారు. మత్తు పదర్థాలకు అలవాటు పడిన యువత దాడులకు వెనుకాడటం లేదు. నందిగామలో ఇటీవల మద్యం మత్తులోనే యువత వరుస హత్యలకు పాల్పడిన విషయం విదితమే. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వ్యాపారాలపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన చైల్డ్ హుడ్ సోషల్ ఆర్గనైజేషన్ నూతన కమిటీ ఎన్ని సమావేశంలో ఆదివారం అవనిగడ్డలో జరిగింది. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాత ఎడ్ల లంక వద్ద వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నూతన కమిటీ ఎన్నిక కూడా నిర్వహించుకున్నారు. ఈ కమిటీ ద్వారా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. కమిటీకి అధ్యక్షులుగా మత్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కొండవీటి తులసిరావు, కార్యదర్శిగా దివి లీలా కృష్ణ, జాయింట్ సెక్రటరీగా అలపర్తి గోపాలకృష్ణ, ట్రెజరర్‌గా కుందేటి రత్నాకరరావును ఎన్నుకున్నారు. సభ్యులుగా విస్సంశెట్టి దుర్గాప్రసాద్, అన్నపురెడ్డి కృష్ణ, యాసం శోభన్‌బాబు, వెలిగారపు వెంకట సుబ్రహ్మణ్యం, కమ్మిలి ప్రసాద్, గొర్ల వీర వెంకట మురళీధర్, సామర్ల మల్లికార్జునరావులను ఎన్నుకున్నారు.

ఎన్నికైన నూతన కమిటీ ప్రతినిధులు

టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

హనుమాన్ జంక్షన్‌లోని హనుమాన్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎండి అక్బర్ బాబా, గౌరవ సలహాదారులుగా కొమ్మూరి సాంబశివరావు, ప్రెసిడెంట్‌గా రెడ్డి నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్‌గా తాడి శ్రీనివాసరావు, సెక్రెటరీగా పిల్లం రాంబాబు, జాయింట్ సెక్రెటరీగా కొవ్వూరు రంగారావు,

టైలర్స్ నూతన కమిటీ నాయకత్వం వీరే...

కోశాధికారిగా బొడిచర్ల అంతోని, సభ్యులుగా అవనిగడ్డ దుర్గారావు, మస్కర్ గౌరీ, ఎస్ కే బాజీమణి, దాసరి వినాశనమ్మ, వీరంకి శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ నరసింహారావు మాట్లాడుతూ టైలర్లంతా ఐకమత్యంగా ఉండి అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రూపు ఇన్సూరెన్స్ కు అవకాశం ఉందన్నారు. ఎవరికన్నా అనారోగ్యం పాలైన ఏదైనా జరిగినా ఆర్థికంగా సొసైటీ ద్వారా ఆదుకోవటానికి ఉపయోగపడుతుందన్నారు.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

పరుచూరి సుభాష్ చంద్రబోస్‌కు సతీవియోగం

పజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ వేత్త పరుచూరి సుభాష్ చంద్రబోస్‌కు సతీవియోగం కలిగింది. ఆయన సతీమణి పరుచూరి వసుమతి (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి 11 గంటల సమయంలో మరణించారు. గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న పరుచూరి సుభాష్ చంద్రబోస్ సతీమణి మృతి చెందడం పట్ల పలు రాజకీయ నేతలతోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆయన అభిమానులు తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఆదివారం హైదరాబాదులో అంత్యక్రియలు నిర్వహించారు. పరుచూరి సుభాష్ చంద్రబోస్ - వసుమతిలకు ముగ్గురు కుమారులు. వసుమతి ఆరోగ్య పరిస్థితి రీత్యా గత కొంతకాలం నుంచి సుభాష్ చంద్రబోస్ హైదరాబాదులో ఉంటున్నారు. తాడేపల్లి గ్రామానికి చెందిన పలువురు శనివారం రాత్రి హైదరాబాద్ వెళ్లి ఉదయాన్నే పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వైసీపీ నాయకులు దాసరి బసవ కుటుంబరావు, దాసరి శివ వెంకట సుబ్బయ్య, చిట్టూర్పు సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ లోయ నాగ శ్రీనివాసరావు, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, రాష్ట్ర తెలుగు యువత నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం జనరల్ సెక్రటరీ దిరిశం బాలకోటయ్య, బీసీ నేత అందె జగదీష్, సీపీఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, గోగినేనిపాలెంకు చెందిన కుంపటి సుబ్బారావు, కుంపటి ఉదయ్, అంబటి వెంకటేశ్వరరావు, డాక్టర్ అంబటి శివప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు కోన రాజశేఖర్ తదితరులు సంతాపం తెలిపారు.

బ్రోచర్‌ను అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలం మల్లంపల్లి గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు 399 గృహాలను సందర్శించారు. నివాశితులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ తక్షణ పరిష్కారం కోసమే రాష్ట్రప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం వైఎస్ జగన్ అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నందేటి శ్రీనివాస్‌కు బుద్ధప్రసాద్ పరామర్శ

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల గ్రామానికి చెందిన స్వచ్ఛ కార్యకర్త నందేటి శ్రీనివాస్ బావ కొడాలి వెంకటేశ్వరరావు (బుజ్జి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించి ఓదార్చారు. ఆదివారం చిట్టూర్పు జోడుగూడెంలో వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా), మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, ఉప సర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, సుధీర్, చిట్టూర్పు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్

న్యాయం జరిగే వరకూ పోరాటం

ప్రజాశక్తి-గన్నవరం

తమకు న్యాయం జరిగే వరకు పోరాటం

దీక్షల్లో పాల్గొన్న నిర్వాశితులు

కొనసాగిస్తామని విమానాశ్రయ నిర్వాశితులు స్పష్ట చేశారు. ఇల్లు కోల్పోయిన వారికి కొత్తగా ఇల్లు కట్టించి ఇవ్వాలని, అద్దె ఇళ్లలోని వారికి అద్దె బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ నిర్వాశితులు దావాజీగూడెంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారానికి 13వ రోజుకు చేరాయి. పోరాట కమిటీ నాయకులు యేసురత్నం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే దిగొచ్చి తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్‌చేశారు. పేదలే కదా ఏమీ చేయలేరని అనుకోవద్దని కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

'లయన్స్' ఆధ్వర్యంలో నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి లయన్స్ క్లబ్ విఆర్ కెనగర్ వారి ఆధ్వర్యంలో శనివారం చల్లపల్లి లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటర్లో ఉచిత నేత్ర

పరీక్షా శిబిరం నిర్వహించారు. వంగల పట్టాభిరామయ్య-సీతారావమ్మల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించిన శిబిరంలో డాక్టర్ వెంకటరావు 71 మందిని పరీక్షించి 18 మందిని ఐఓఎల్ శస్త్రచికిత్సలకు ఎంపికచేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏఎల్ఆర్కె.ప్రసాద్, నర్రా సాయిబాబు, మోపిదేవి వెంకటేశ్వరరావు, కొల్లిపర నాగపోతురాజు, కస్తూరి ప్రసాద్‌లు పర్యవేక్షించారు.

5000 మందికి అన్నదానం

బంటుమిల్లి : శ్రీ విజయ గణపతి ఆలయం బంటుమిల్లి యువ గణేష్ మోటర్ సైకిల్ మెకానికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం, కార్తీక మాస వన సమారాధన జరిగింది. యువ గణేష్ మోటార్ సైకిల్ మెకానికల్ ఆధ్వర్యంలో 5000 మందికి అన్న సమారాధన జరిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిగురుశెట్టి గంగ, పడమట శ్రీను, సుంకర నాగరాజు, ముత్తి వెంకటేశ్వర(బుజ్జి), గోపిశెట్టి రావు మేస్త్రి, యూనియన్ అండ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యత : జెడ్‌పిటిసి

ప్రజాశక్తి-పమిడిముక్కల

పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగు వెంకటరమణ కుమారి అన్నారు. పమిడిముక్కల మండలలంలోని తాడంకిలోని చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఆదివారం పెద్దఎత్తున అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. యేనుగు మస్తానరావు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మేడూరులోని వేణుగోపాల స్వామి దేవస్థానంలో వంశీకృష్ణ పాల్గొన్నారు. జెడ్పీటీసీ యేనుగు వెంకటరమణ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు.

సాహితీ, సాంస్కృతిక రంగాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

ఎపి తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీపార్వతి

మాట్లాడుతున్న లక్ష్మీపార్వతి

ప్రజాశక్తి-విజయవాడ: ప్రభుత్వం తరపున సాహితీ, సాంస్కృతిక రంగాలకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని ఎపి తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. మల్లెతీగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు, కళారత్న బిక్కి కష్ణ సభాధ్యక్షులుగా రెండో రోజు ఆదివారం జరిగిన కార్యక్రమంలో లక్ష్మీపార్వతి పాల్గొని ప్రసంగించారు. లోహం, మోహం మోజులో పడితే జీవితం అగాథమేనని, సంపాదనపై మోజుతో మనిషి పని చేస్తే జీవితం అంతవరకే పరిమితం అవుతుందని, ఒకరు తక్కువ... ఒకరు ఎక్కువ అన్న బేధాలు లేకుండా ఏకాగ్రతతో సాధిస్తే సాధ్యమని, అందుకు ఉదాహరణ తమ్ముడు కలిమి శ్రీ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించిన అన్ని విషయాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి తన వంతు సాయం చేస్తానని లక్ష్మీ పార్వతి హామీ ఇచ్చారు. ఆర్‌టిఐ కమిషనర్ శ్యామూల్ జోనాథన్ మాట్లాడుతూ ఎంతోమంది విమర్శకులు, కవులు, రచయితలు, చిత్రకారులు, కళాకారులు విజయవాడ నుంచి వచ్చారన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం ప్రభుత్వమే విజయవాడలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో సతమవుతున్న వారికి ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు ఎంతో మానసిక ఉల్లాసం.. ఉత్సాహం అందిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఘంటా ఇందిర స్మారక మల్లె తీగ కార్టూన్ల పోటీ విజేతలకు లక్ష్మీ పార్వతి బహుమతులు అందజేశారు. అలాగే కార్య నిర్వాహక కమిటీ సభ్యులు కలిమి శ్రీ, ఇస్కా రాజేష్ బాబు, చొప్పా రాఘవేంద్ర శేఖర్, యేమినేని వెంకట రమణ, వల్లూరు ప్రసాద్ కుమార్, చైతన్య కలం ఎడిటర్ షేక్ మన్నూరు గౌస్ మొహియుద్దీన్, తెలుగు నాడు ఎడిటర్ హరి ప్రసాద్, జర్నలిస్టు సురేష్ బాబులను లక్ష్మీ పార్వతి సత్కరించారు.అనంతరం సమకాలీన తెలుగు కవిత్వం తీరు తెన్నులు పై ప్రసిద్ధ కవి బంగార్రాజు కంఠ సభాధ్యక్షులుగా జరిగిన కార్యక్రమంలో సాహితీ ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ, సుప్రసిద్ధ కవి జి.లక్ష్మీ నరసయ్య, కొప్పర్తి, అరసవిల్లి కృష్ణ, కోసూరి రవికుమార్, శిఖా ఆకాష్, సరికొండ నరసింహరాజు, పి.శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు. మధ్యాహ్నం వర్తమాన కథ - సామాజిక అంశాలుపై ప్రసిద్ధ కథకులు వేంపల్లె షరీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరసం జాతీయక్ కార్యదర్శి డాక్టర్ పెనుగొండ లక్ష్మీ నారాయణ, సుప్రసిద్ధ కథకులు కాట్రగడ్డ దయానంద్, కథా, నవలా రచయిత సాగర్ శ్రీరామ కవచం, విశిష్ట అతిథిలుగా ప్రసిద్ధ రచయిత చంద్ర శేఖర ఆజాద్, రచయిత్రి ఉమా నూతక్కి, ప్రసిద్ధ కథకులు ఎంవి రామిరెడ్డి పాల్గొన్నారు. ప్రసిద్ధ కవి చిన్ని నారాయణరావు సమన్వయంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

దర్గాల అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: వన్‌టౌన్ బ్యారేజీ వద్ద గల దర్గాల అభివద్ధిని వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లికి

ముస్లిం మైనార్టీలు అంటే చిన్నచూపు వల్లే ఈ దర్గాల అభివద్ధిపై ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ విమర్శించారు. బ్యారేజ్ వద్ద ఉన్న సయ్యద్ షా ఖాదరి మరియు సయ్యద్ అలీ హుస్సేన్ షా ఖాదరి దర్గాల ఉరుసు గంధం మహోత్సవానికి ఆదివారం ఆయన హాజరయ్యారు. రెండు దర్గాలలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన రూ.65 లక్షల నిధులలో ఒక్క పైసా నేటి వరకు ఖర్చు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్, సింగినంశెట్టి రాము గుప్తా, పొట్నూరి శ్రీనివాసరావు, ఏలూరు సాయి శరత్, ఆకుల రవిశంకర్, విజయవాడ నగర సహాయ కార్యదర్శి గన్ను శంకర్, నగర అధికార ప్రతినిధి స్టాలిన్ పాల్గొన్నారు.

కెవిపిఎస్ సెంట్రల్ సిటీ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ సెంట్రల్ సిటీ కెవిపిఎస్ 4వ మహాసభ సింగ్‌నగర్ 61వ డివిజన్ శాంతినగర్ జి మోహన్‌రావు ప్రాంగణంలో ఆదివారం జరిగింది. 16 మందితో నూతన కమిటీ ఏర్పడింది. అధ్యక్షులుగా చింతల శ్రీనివాస్, కార్యదర్శిగా జి.ప్రసన్న ఎన్నికయ్యారు. ఆఫీస్ బ్యారెర్స్‌గా ఏడుగురు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహాసభ పలు తీర్మానాలు చేసింది. ఎస్సీ ఎస్టీ బ్లాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, సూర్యలంక బీచ్‌లో మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు జి+3 ఇళ్లు కేటాయించాలని. దళితులకు రక్షణ కల్పించాలని, దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని తీర్మానించారు. సభకు కెవిపిఎస్ నాయకులు సుజాత అధ్యక్షత వహించగా మాజీ నాయకులు ఎం.డేవిడ్, సిఐటియు నాయకులు భూపతి రమణారావు మాట్లాడుతూ మోడీ పాలనలో దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో దళితులు, పేదలు, ఉద్యోగులు, అసంఘటిత కార్మిక వర్గాల సమస్యలపై స్పందించి పోరాడుతున్న సంఘం కెవిపిఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఎంప్లాయిస్ నాయకులు స్టీఫెన్‌బాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేశామని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక 48వ డివిజన్‌లోని 153వ సచివాలయం పరిధిలో అదివారం గడపగడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ ఆత్తులూరి ఆదిలక్ష్మి, పెద్దబాబు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

విలువైన భూములు లాక్కుంటారా?

కాల్వకు ఎగువన భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కుందావారి కండ్రిక సొసైటీ అధ్యక్షుడు ఎం.రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఐదు గ్రామాల్లోని రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, అవి లేకపోతే ఆదాయ మార్గాలు ఉండబోవన్నారు. ఈ నేపథ్యంలో రైల్వేశాఖ పునరాలోచన చేయాలని కోరారు. నున్నకు చెందిన యువ రైతు గంపా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిపాదిత గూడ్స్ ట్రాక్ వల్ల తాను మూడు ఎకరాల విలువైన భూమిని కోల్పోతానని తెలిపారు. అది కూడా పొలం మధ్యలో నుంచి వెళ్తుందన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఉప సర్పంచ్ కలకోటి బ్రహ్మానందరెడ్డి, సొసైటీ డైరెక్టర్ భీమవరపు ముత్తారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ భీమవరపు శివరామిరెడ్డి, నాయకులు అంగజాల హనుమాన్ ఉన్నారు. ట్రాక్, ఆరులైన్ల జాతీయ రహదారి, బైపాస్‌కు సమాంతరంగా వెళ్తుందనీ, దీనివల్ల పలు గ్రామాల్లో ఫ్లైఓవర్లను నిర్మించాల్సి ఉంటుందన్నారు. రైతులకు న్యాయం చేయాలని కోరారు.

రేపు మచిలీపట్నం కలెక్టరేట్ ఎదుట ధర్నా

పట్టణాల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా ఈనెల 22న మచిలీపట్నంలోని కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడలోని యుటిఎఫ్ కార్యాలయం వద్ద ఆదివారంనాడు సిపిఎస్ రద్దు కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దు కోరుతూ సంతకాలను సేకరించారు.

గ్రామాల్లో మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ

గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయింది. 11 గ్రామాలు గ్రౌండ్ ట్రూతింగ్ జరుగుతోంది. షెడ్యూల్‌కు అనుగుణంగానే సర్వే జరుగుతోంది.

ప్రశ్న: కేంద్ర అవార్డులకు పంచాయతీలు ఆన్‌లైన్‌లో నమోదయ్యాయా?

జ: కేంద్రం ప్రతి ఏటా వివిధ విభాగాల్లో మెరుగ్గా ఉన్న గ్రామ పంచాయతీలకు అవార్డులు ఇస్తోంది. గతంలో క్షేత్రస్థాయిలో ఎంపిక చేసిన గ్రామాల వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఈ ఏడాది ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని పంచాయతీల వివరాలను ఆన్‌లైన్ చేశాం.

ఎన్నికైన నూతన కమిటీ

ఉద్యోగ భద్రత కోసం ఉధృత పోరాటాలు

చేయాలని డిమాండ్‌చేశారు. కార్మికులంతా ఐక్యమత్యంగా ఉండి పోరాటం చేయాలని సూచించారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న పని ఒకటే అయిన ఊరుకు ఒక రకంగా జీతాలు ఇస్తున్నారని వివరించారు. పారిశుధ్య కార్మికుల బ్రతుకులు హీనంగా తయారయ్యాయని విచారం వ్యక్తంచేశారు. నిత్యావసర సరుకులు ఆకాశాన్నంటుతున్నా పారిశుద్ధ్య కార్మికుల జీతాలు మాత్రం పెరగటం లేదన్నారు. నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం పోరాడే కార్మికులకు బీమా, ఇఎస్ఐ, పిఎఫ్ వంటివి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారం చేపట్టిన వెంటనే కార్మికులకు గుర్తింపు కార్డు ఇస్తామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి నేటి మొహం చాట్ చేశాడని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు టెండర్ విధానాన్ని రద్దు చేసి, శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులను తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలో వివిధ భాగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా ఐక్యంగా నిలిచి పోరాటాలు చేస్తే డిమాండ్లను సాధించుకోవచ్చునన్నారు. ముఖ్య అతిథిగా స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారధి, ప్రముఖ వైద్యులు డి.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సమాజానికి చేస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారు కీలకంగా ఉంటున్నారన్నారు. పంచాయతీ కార్మికులకు గౌరవప్రధమైన వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు సరిగ్గా పనిచేయకపోతే కార్మికుల వేధనకు గురౌతారనీ, అనారోగ్యం పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పంచాయతీ కార్మికులకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మద్రపు పోలినాయుడు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్, సిఐటియు జిల్లా నాయకులు శీలం నారాయణరావు, జిల్లా సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, చల్లపల్లి మండల కమిటీ అధ్యక్షులు కనకాల ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. తొలుతగా సిఐటియు పతాకాన్ని కొడాలి అలెగ్జాండర్ ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కార్మికులు గుంటూరు నాగరాజు, వేము కిరణ్ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది.

నూతన అధ్యక్షుడిగా కె.శ్రీనివాసరావు,
ప్రధాన కార్యదర్శిగా ఎం.పోలినాయుడు

ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన అధ్యక్షుడిగా కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.పోలినాయుడు, ఉపాధ్యక్షులుగా వి.శ్రీనివాసరావు, బి.బాబూరావు, కె.ప్రసాద్, కె.రమాదేవి, కార్యదర్శులుగా శ్రీనివాసరావు, సురేష్, ఎం.ప్రభుశేఖర్, కోశాధికారిగా ఎం.రామకృష్ణ, కమిటీ సభ్యులుగా సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎ.ధనలక్ష్మి, డి.లక్ష్మణ, సిహెచ్ శ్రీవాణి, ఎస్.సత్యరావు, ఎం.పరంధామయ్య ఎన్నికయ్యారు.

మహారాజశ్రీ ఫ్యామిలి జడ్జి వారి కోర్టులో
:: ఒంగోలు
FCOP.NO.38/2022

బిట్వీన్
నాదేళ్ళ చాణిక్య ...పిటీషనర్
మరియు
నాదేళ్ళ @ యార్లగడ్డ సుమజ ....రెస్పాండెంట్

To
నాదేళ్ళ @ యార్లగడ్డ సుమజ భర్త నాదేళ్ళచాణిక్య
ప్రస్తుత నివాసం : తండ్రి యార్లగడ్డ రామశేషగిరిరావు, డోర్ నంబర్ 5-34, పెనుమత్స వి. టి .సి .పమిడిముక్కల, కృష్ణ జిల్లా..

పై నంబర్ పిటిషన్‌లో పిటీషనర్ నాదేళ్ళ చాణిక్య మీపై విడాకులు నిమిత్తం ఒంగోలు ఫ్యామిలి జడ్జి వారి కోర్టు లో FCOP.38/2022 నంబర్ గల కేసుకు దాఖలు చేయగా నాదేళ్ళ @ యార్లగడ్డ సుమజ హాజరు నిమిత్తము కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటిసులు పంపించినను నీవు ఉద్దేశపూర్వకముగా నోటిసులు తీసుకొని యుండలేదు. కావున నీకు తెలియజేయునది ఏమనగా పై పలకరించిన కేసు మీ హాజరు నిమిత్తము 14-12-2022 నకు వాయిదా అయి యున్నది. కావున ఆ రోజు ఉదయం 10.00 గంటలకు మీరు గాని మీ న్యాయవాది గాని ఫ్యామిలి కోర్టు నకు హాజరు అయి కేసు నడిపించుకోగలరు లేని యెడల కోర్టు వారు మీ పరోక్షమున కేసు విచారణ చేయగలరని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

గౌరవ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేదీ: 20-11-2022

ఇట్లు
నాగిశెట్టి మోహన్ దాస్
షేక్ సకినా బాను
పిటిషనర్ తరపు న్యాయవాదులు,
ఒంగోలు,ప్రకాశం జిల్లా

ముగిసిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు


అవనిగడ్డలో

పెదపారుపూడిలో

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకూ జరిగిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా ఆదివారం ముగిశాయి. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు వారంరోజులపాటు జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు.

గన్నవరం : పుస్తక పఠనం మనిషిలోని అజ్ఞానాంధకారాన్ని తరమికొట్టి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతుందని విద్యార్థి దశ నుంచి గ్రంథాలయాలను వినియోగించుకోవాలని రిటైర్డ్ విమానాశ్రయ ఉద్యోగి గోగినేని ప్రసాద్ అన్నారు. 55వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గన్నవరం గ్రేడ్ వన్ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చిమట రామారావు అధ్యక్షత వహించారు. ప్రసాద్ మాట్లాడారు. ఆధునిక కాలంలో ఇంటర్నెట్, ఈ-బుక్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ గ్రంథాలయాలలో పుస్తక పఠనానికి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. గ్రంథాల అభివద్ధి కమిటీ చైర్మన్ నర్రా సీతారామారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గన్నవరానికి చెందిన పలువురు పెద్దలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. **కోడూరు :** 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆదివారం తో ముగిశాయని కోడూరు శాఖ గ్రంథాలయ అధికారిని యార్లగడ్డ పుష్పలత తెలిపారు. స్థానిక గ్రంథాలయం వద్ద ముగింపు సభకు పుష్పలత అధ్యక్షత వహించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ మాట్లాడారు. ఎంపిటిసి సభ్యులు బడే హేమ గంగాధర్, తిమ్మన వెంకట నాంచారయ్య, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిశె మాధవ రావు, వడ్డెర పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.సంధ్యారాణి, విశ్రాంత లైబ్రేరియన్ రాజేంద్రప్రసాద్, పలువురు గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మోపిదేవి :** విద్యార్థులకు బహుమతి ప్రధానంతో ఘనంగాగా ముగిశాయి. వారోత్సవాల ముగింపు సందర్భంగా మోపిదేవి శాఖ గ్రంథాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రంథాలయ స్థల దాతత వారసులు కావూరి కోదండరామయ్య మాట్లాడానేజ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బొందలపాటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. శాఖా గ్రంథాలయ అధికారి కె.సుధీర్ కుమార్ శాఖ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు, వాటి ప్రాముఖ్యత వివరాలు తెలిపారు. గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కంఠంనేని కుటుంబరావు సందేశం ఇచ్చారు. పెదకళ్ళేపల్లి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కె.సోములత వివరాలు వెల్లడించారు. ఎంపీటీసీ సభ్యులు అరజా ఆశా దేవి చేతుల మీదుగా విజేతలైన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** గ్రంథాలయ వారోత్సవాలు ముగింపులో గ్రామ సర్పంచ్ పైడిపాల కృష్ణకుమారి పాల్గొని మాట్లాడారు అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. స్థానిక గ్రంథాలయ అధికారి కె.గణేష్ కుమార్ పర్యవేక్షించారు. పుచ్చగడ్డ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వాసుదేవరావు, ఎల్.నాగరాజు, తెలుగు పండిట్ సిహెచ్ రామ్మోహనరావు, విశ్రాంత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా పెదపారుపూడి యంపిడిఓ టి.సీతామహాలక్ష్మీ, వైస్ యంపిపి పానుగంటి రజని, సర్పంచ్ చప్పిడి సమీర, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం. భవాని, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, తెలుగు ఉపాధ్యాయులు ఎస్ నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎంవియస్ లక్ష్మీ, యలమర్రు గ్రంథాలయ అధికారిణి జె.విజయలక్ష్మి, వెంట్రప్రగడ గ్రంథాలయ అధికారి కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో

మోపిదేవిలో

ఉల్లిపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో ఉల్లిపాలెం గ్రామపంచాయతీ, సాయి దుర్గ క్లినిక్ అండ్ ఆప్టికల్స్ కోడూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉల్లిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ వెర్రి పావని పాల్గొని కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాఆల్డఆరు. శిబిరం నిర్వాహకులు సాయి దుర్గ క్లినిక్ అండ్ ఆప్టికల్స్ (కోడూరు) పొప్రెయిటర్ పూషడపు రామారావు మాట్లాడుతూ ఈ శిబిరంలో 140 మంది పాల్గొనగా వారికి ఉచితంగా కంటి వైద్యం అందించి మందులు కూడా ఉచితంగా ఇచ్చామన్నారు. వీరిలో 16 మందికి ఐఓఎల్ ఆపరేషన్లు ఉచితంగా చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెర్రి శ్రీనివాసరావు, సాయి దుర్గ క్లినిక్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.


శిబిరానికి హాజరైన డాక్టర్లు, వైద్య సిబ్బంది

సుజ్ఞానం మహేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలానికి చెందిన వైసిపి నాయకుడు సుజ్ఞానం మహేష్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం జరిగాయి. ఆయన అభిమానులు ఆనందోత్సవాల మధ్య కేకును కట్‌చేశారు. 32 మంది రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో డాక్టర్ హనుమంతయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. హనుమంతయ్య మాట్లాడుతూ మహేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రక్తదానం చేయడం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎంతో మంది ప్రాణం కాపాడుతుందని పలువురు అభిమానులు కొనియాడారు.

రక్తదానశిబిరంలో పాల్గొన్న యువకులలు

స్వతంత్రపురంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామంలో బొప్పన శ్రీరాములు పూరిల్లు ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇంట్లో వ్యవసాయ ఖర్చులు నిమిత్తం అప్పు తెచ్చుకున్న రూ.50 వేలు నగదు అగ్నికి ఆహుతైందని బాధితులు వాపోయారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం తరఫున తగు నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.

కాఫీ విల్లా కేఫ్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మండలం మునగచర్ల-తోటచర్ల మధ్య జాతీయరహదారిపై నూతనంగా నెలకొల్పిన కాఫీ విల్లా కేఫ్ ను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆదివారం ప్రారంభించారు. నందిగామ - జగ్గయ్యపేట జాతీయ రహదారి మధ్యలో తోటచర్ల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ విల్లా కేఫ్ మరియు ఆహా ఫ్యామిలీ రెస్టారెంట్ ను నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు.

గోడపత్రికలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-చల్లపల్లి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. సోమవారం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో సోమ, మంగళవారాల్లో జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో ఆలిండియా, రాష్ట్ర స్థాయి నాయకులు మాట్లాడతారని పేర్కొన్నారు. రాష్ట్రం నలమూలల నుంచి ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఎపి ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి

ప్రజాశక్తి-పెదపారుపూడి

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఎపి ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య కార్మికుల సంఘం (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. పామర్రులోని సిఐటియు కార్యాలయంలో కృష్ణాజిల్లా ప్రభుత్వ పాఠశాల ల పారిశుద్ధ్య కార్మికుల సంఘం 2వ మహాసభ జరిగింది. తొలుత ఇంతేటి రాజమణి సిఐటియు జెండా ఆవిష్కరించినారు. దయా రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు రూ.6000 మాత్రమే జీతాన్ని చెల్లిసోందన్నారు. కార్మికులతో మాత్రం వెట్టి చాకిరీ చేయించుకుంటోందని విమర్శించారు. ఉదయం 9 నుండి సాయంత్రం 5గంటల వరకు పని చేయించుకుంటోందన్నారు. కనీసం సెలవులు లేవన్నారు. ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా వంటి సదుపాయాలు కూడా లేవన్నారు. యూనిఫారం ఇవ్వడం లేదన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడుతున్న ప్రభుత్వ పాఠశాలల పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య భద్రత లేకుండా పోయిందన్నారు. స్కూల్ కమిటీల పేరుతో స్థానిక నాయకుల బెదిరింపులు ఎక్కువయ్యాయనన్నారు. వీటన్నింటి నుంచి విముక్తి పొందాలంటే కార్మికులంతా ఐక్యంగా పోరాడాలన్నారు. సమరశీల పోరాటాలు చేయటం ద్వారా హక్కులు సాధించుకోగలమన్నారు. శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి.ధనశ్రీ మాట్లాడుతూ కార్మికుల వేతనాలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.26 వేలు చొప్పున ఇవ్వాలని కోరారు. స్థానిక రాజకీయ వేధింపులు ఆపాలని, స్కూల్ కమిటీకి కార్మికులను మార్చే విధానం రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కార్మికుల పర్యవేక్షణ అధికారం మండల విద్యాశాఖ అధికారికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా నేల దివ్య, కార్యదర్శిగా దాసి స్రవంతి, కోశాధికారిగా కైలా నాగలక్ష్మి, ఐదుగురితోజిల్లా కార్యవర్గం ఏర్పడింది. 17 మందితో జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. సభకు సిఐటియు పామర్రు డివిజన్ కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణలో పాల్గొన్న నాయకులు

కుక్క కాటుకు గురైన బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో వీధి కుక్కకాటుకు గాయపడి చికిత్స పొందుతున్న ఒడుగు నిత్యాశ్రీ (3) మరణం బాధాకరమని, బాధిత

కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని స్థానిక కార్పొరేటర్, సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. బాలిక మృతదేహాన్ని ఆదివారం సందర్శించిన ఆయన మాట్లాడుతూ నెల రోజుల క్రితం బాలికను కుక్క కరిచిందని, స్థానిక ఆసుపత్రిలో వైద్యం అందించారని తెలిపారు. గత కొద్దిరోజులుగా బాలిక జ్వరంతో బాధపడుతుంటంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి బాలిక మరణించిందన్నారు. గత నెల రోజుల క్రితం ఇదే ప్రాంతంలో ముగ్గురు పిల్లలను వీధికుక్కలు గాయపరిచినట్లు తెలిపారు. అందులో నిత్యాశ్రీ ఒకరన్నారు. వీధి కుక్కల నియంత్రణలో నగరపాలక సంస్థ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడమే ఈ మరణానికి కారణమన్నారు. బాలిక కుటుంబ సభ్యులను సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.రాజు, డివిజన్ నాయకులు జి.నాగరాజు, వి.బాల పరామర్శించారు.

దుర్గగుడికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కార్తీక మాసం చివరి ఆదివారం కావటంతో దుర్గగుడివకి యాత్రికులు పోటెత్తారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ తగిన ఏర్పాట్లు చేశారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీ చక్రనవావరణార్చన, చండహోమం, శాంతికళ్యాణం ఇతర సేవల్లో యాత్రికులు పాల్గొన్నారు. దుర్గగుడిలో ప్రతిరోజూ జరిగే నితాన్నదానం నిమిత్తం ఏలూరుకు చెందిన పి.వెంకటేష్ రూ.లక్ష ఆదివారం ఆలయ అధికారులను కలిసి విరాళంగా అందజేశారు.

వైవిధ్యమైన కథతో 'చెప్పాలని ఉంది'

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వైవిధ్యమైన కథతో తీసిన ఒక అందమైన ప్రేమ కథా చిత్రమే 'చెప్పాలని ఉంది' అని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని హీరో యశ్ పూరి కోరారు. వచ్చే నెల 9న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో గురునానక్ కాలనీ లోని కేఫ్ టెర్రస్ లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది.ఈ సమావేశంలో హీరో యష్ పూరి మాట్లాడుతూ..'చెప్పాలని ఉంది' కంప్లీట్ ఎంటర్ టైనర్. యాక్షన్ రోమాన్స్ కామెడీ అన్నీ ఎలిమెంట్స్ వున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులు 'చెప్పాలని ఉంది' కనెక్ట్ అవుతుందన్నారు.. వైవిధ్యమైన కథలని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ గొప్పగా ఆదరిస్తారనీ పేర్కొన్నారు. హమ్స్ టెక్ ఫిలిమ్స్ తో కలసి ఈ సినిమా చేసారని చెప్పారు. సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు వుంటాయి. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో హీరోగా పరిచయం కావడం తన అదష్టమని నిర్మాతలు ఆర్.బి చౌదరికి, అంజన్ కుమార్, యోగేష్ కుమార్‌కి కతజ్ఞతలు చెప్పారు. దర్శకుడు అరుణ్ భారతి చిత్రాన్ని చాలా చక్కగా తీశారని కాశ్మీర్ లో రెండు వారాలు చిత్రం షఉటింగ్ జరిగిందని,తీవ్రమైన చలిలో షూటింగ్ చేశామని తెలిపారు. అనంతరం హీరోయిన్ స్టెఫీ పటేల్ మాట్లాడుతూ సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ లో సినిమా చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

ఉత్సాహంగా వనసమారాధనలు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రభుత్వ అధికారులు ఆదివారం నిర్వహించిన వన సమరాధనలు ఉత్సాహంగా జరిగాయి. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు బటర్ ఫ్లై పార్కులో ఎన్‌టిఆర్ జిల్లా అధికారులు వన సమారాధనలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. మాల్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ సంస్థ తూర్పుగోదావరి జిల్లా కడియం నుండి తీసుకువచ్చిన 150కు పైగా వివిధ రకాల ఔషధ మొక్కలను కలెక్టర్ డిల్లీరావు ఈ సందర్భంగా నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారుల్లో పని ఒత్తిడి తగ్గించేందుకు, మానసిక ఉల్లాసానికి వన సమారాధనలు తోడ్పడతాయన్నారు. అన్ని రంగాల్లోనూ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి అధికారి కషి చేయాలన్నారు. కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లోని బట్టర్ ఫ్లై పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది అన్ని రకాల మౌలికవసతులు కల్పించనున్నట్లు తెలిపారు. డ్రామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జె.సునీత ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచి, అందరిలోనూ ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కె.మోహన్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ డి.వెంకటరమణ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వన సమరాధనలో ఆటపాటలతో సందడి చేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, కమిషనర్ దినకరన్

విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కొత్తూరు-తాడేపల్లిలోని రాజు తోటలో వన సమారాధన నిర్వహించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, కార్పొరేటర్లు, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మ్యూజికల్ చైర్, టెన్నీకాయి, బ్యాడ్మింటన్, లెమన్ స్పూన్, షాట్ పుట్, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. స్కూల్, కాలేజీ విద్యార్థులకు నిర్వహించిన సాంస్కతిక నాట్యాలు, వ్యాస రచన, క్విజ్ తదితర పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి : సిపి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని పోలీస్ కమీషనర్ క్రాంతి రాణాతాటా అన్నారు. చుట్టుగుంట ఐకాన్ పబ్లిక్ స్కూల్ నందు శ్రీ సాంబమూర్తి మెమోరియల్ రాష్ట్రస్థాయి ర్యాపిడ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ ఆదివారం జరిగింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి పోలీస్ కమీషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహమతులను అందచేశారు. విజయవాడ నగరంలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు జరగడం అభినందనీయమని తెలిపారు. చెస్ ఆడటం వలన విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఐకాన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ వై.రాజేంద్ర, డైరెక్టర్ యడ్ల పార్థసారధి, గ్లోబల్ చెస్ అకాడమి చైర్మన్ ఎస్.కె.ఖాసింతో పాటు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-భవానీపురం: సిపిఎం 45వ డివిజన్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు అన్నారు. ఆదివారం విద్యాధరపురం లేబర్ కాలనీలో వెంకటేశ్వర్లు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో వెంకటేశ్వర్లు చురుగ్గా పాల్గొన్నారన్నారు. ఆర్టీసీ కార్మికులుగా పనిచేస్తూ వారి హక్కుల కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర అధ్యక్షులు ఇ.వి.నారాయణ, ఐద్వా పశ్చిమ నగర అధ్యక్షురాలు కుండనాల శేషుమణి, విక్రం లక్ష్మి, సుకుంద, మోటార్ వర్కర్స్ యూనియన్ నగర సహాయ కార్యదర్శి జి వెంకట్రావు, 45వ డివిజన్ కార్యదర్శి ఎ.శ్రీనివాస్, 44వ డివిజన్ సీనియర్ నాయకులు పుల్లారావు, కెవిపిఎస్ నాయకులు సుదర్శన్, 43వ డివిజన్ సిపిఎం నాయకులు ఎస్కే మస్తాన్, అప్పలరాజు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు సంతాప సభలో పాల్గొన్న బోయి సత్యబాబు

వైసిపి నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి : బుద్దా

ప్రజాశక్తి-వన్‌టౌన్: వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న హెచ్చరించారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయసాయిరెడ్డికి క్యాసినోతో సంబంధాలు ఉన్నాయని, క్యాసినో అడకపోతే చీకోటి ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో సాయిరెడ్డికి ఏ పని అంటూ ప్రశ్నించారు. ఈడి వెంటనే సాయిరెడ్డికి నార్కో టెస్టు జరపాలని డిమాండ్ చేశారు. విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. చంద్రబాబు కర్నూల్ టూర్ సక్సెస్ అవ్వడంతో వైసీపీకి భయం పట్టుకుందన్నారు. టీడీపీ నాయకులపై వైసీపీ గూండాలు దాడి చేస్తుంటే గవర్నర్ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కొట్టేటి హనుమంతరావు, కామా దేవరాజు, పత్తి నాగేశ్వరరావు, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), రాజగిరి అశోక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్‌ల సేవలు ప్రశంసనీయం

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్టేట్ కార్యదర్శి ఎబినేజర్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వాసవి క్లబ్స్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్టేట్ కార్యదర్శి ఎబినేజర్ కొనియాడారు. శేషసాయి కళ్యాణ మండపంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి 212ఎ 4వ వార్షిక సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. 30 క్లబ్‌లకు సంబంధించిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవారంగంలో అవార్డు సాధించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గడ్డం ప్రవన్ కుమార్‌కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎబినేజర్ మాట్లాడుతూ పవన్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు యాద నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సేవారంగంలో ముందంజలో ఉందన్నారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గడ్డం పవన్‌కుమార్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో సేవారంగంలో మరింత ముందుకు సాగుతానని పేర్కొన్నారు. సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లడుతూ వాసవి క్లబ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లబ్స్ ప్రతినిధులు చెన్న గిరి శ్రీనివాసరావు, తూనుగుంట్ల శ్రీధర్, దుడ్డు.నాగేశ్వరరావు, అడ్డగళ్ళ శ్రీనివాసరావు, సంతోష్ చక్రవర్తి, బొడ్డు శ్రీనివాసరావు, నందిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ హాలిడే సేల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గ్లోబల్ హాలిడే సీజన్ సందర్భంగా ఈ నెల 24 నుండిఅమెజాన్ ద్వారా పెద్ద ఎత్తున ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభిస్తున్నట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి కుమార్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను పరిచయం చేయాలనే ఉద్దేశంతోనే హాలిడే సందర్భంగా విక్రయాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. అమెజాన్ వినియోగదారులు హెూమ్ అండ్ కిచెన్, స్టెమ్ బొమ్మలు, దుస్తులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను సేల్‌లో పొందవచ్చని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని ఉత్పత్తులను వినియోగదారులకు అందించనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.